సచివాలయాలు.. సేవాలయాలు

ఏ సర్టిఫికెట్ కావాల్సి వచ్చినా.. ఏ సమస్య ఎదురైనా మండల కేంద్రానికి పరుగులు తీసే రోజులు పోయాయి. రెవెన్యూ, ఎంపీడీఓ, వ్యవసాయశాఖ కార్యాలయాల చుట్టూ చెప్పు లరిగేలా తిరిగే బాధలకు చెల్లు చీటీ పడింది. ఏ సమస్యకైనా ఇంటికి చెంతనే ఉన్న సచివాల యాలు పరిష్కారం చూపుతూ సేవాలయా లుగా వెలుగొందుతున్నాయి. ప్రజల, రైతుల అన్ని అవసరాలు తీరుస్తున్నాయి. మరిన్ని సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందుతు న్నాయి.

- గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారం
- గతంలో మండల కేంద్రాలకు పరుగులు
- ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు



అనంతసాగరం గ్రామ సచివాలయం-2

చేజర్ల (సోమశిల): ప్రభుత్వ పథకాలు, పౌర సేవలు ప్రజలందరికీ సులభంగా అందాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సచివాలయాలు అన్ని వర్గాలు, ప్రజల ప్రశం సలు అందుకుంటున్నాయి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఎన్నో సమస్యలు కళ్లారా చూశారు. ప్రభుత్వ పథకాలు అందాలంటే పేదలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల ప్రాపకం లేకుండా సంక్షేమ ఫలాలు అందవని తెలిసి నిర్ఘాంత పోయారు. అప్పటి ప్రభుత్వం ప్రజలను పెట్టిన ఇబ్బందులను కళ్లారా చూశారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతం లేని పాలన చేర్చాలని ప్రజల వద్దకే సంకల్పించారు. అధి కారంలోకి వచ్చిందే తడవుగా సచివాలయాల వ్యవ స్థకు శ్రీకారం చుట్టారు. లక్షలాది మంది నిరుద్యో గులకు ఉద్యోగాలు కల్పించారు. అనంతసాగరం మండలంలో 16 సచివాలయాలు ఉన్నాయి. అం దులో ఒక్కో సచివాలయంలో 9 నుంచి 11 మంది వరకు వివిధ విభాగాల ఉద్యోగులను నియమిం చారు. రైతులకు, విద్యార్థులకు సచివాలయాల ద్వారా సేవలందిస్తున్నారు. వారి ద్వారా పాలన ప్రజల ముంగిటకే చేర్చుతున్నారు. అర్హత ఉంటే చాలు సంక్షేమ పథకం ఇంటి వద్దకే తీసుకు వస్తున్న సచివాలయాలపై ప్రజలకు నమ్మకం ఏర్పడింది.


నూతన సచివాలయం-2

దళారీ వ్యవస్థ లేకుండా సమస్యలకు సులభంగా పరి ష్కారాలు లభిస్తుండడంతో అన్ని వర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పింఛన్ మంజూరు చేశారు



ఈమె పేరు ఆత్మకూరు సం జీవమ్మ. అనంతసాగరం గ్రామ సచివాలయం–2లో నివసిస్తున్నారు. ఆమె భర్త ఆత్మకూరు వెంకటరత్నం కొద్ది కాలం క్రితం అనా రోగ్యంతో మృతి చెందారు. ఆ మరుసటి రోజునే వలంటీర్ ఆమెకు భర్త మరణ ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. ఆమెకు విడో పింఛన్‌కు సైతం వలంటీర్ వచ్చి దరఖాస్తు చేయించారు. కొద్ది రోజులకే ఈ ఏడాది జనవరి 1వ తేదీ నుంచి సంజీ వమ్మ పింఛన్ తీసుకొంటున్నది. పింఛన్ సొమ్ము తన కుటుంబానికి ఎంతగానో ఉపయోగపడుతోందని సం తోషం వ్యక్తం చేసింది.

పాస్ బుక్‌లు ఇచ్చారు



మాది అనంతసా గరం. నా తల్లి చిం తమల్ల ఆదెమ్మ పేరు మీద 3.20 ఎకరాల భూమి ఉంది. ఆమె ఇటీవలే మరణిం చింది. అయితే ఆమె మరణానంతరం వంశ పారపర్యంగా వస్తున్న భూమిని మ్యుటేషన్ పద్ధతిలో కుమారుడైన నా పేరిట మార్పు చేసి ఇవ్వడంలో సచివా లయ సిబ్బంది, ఆర్బీకే సిబ్బంది చొరవ తీసుకున్నారు. పాస్ పుస్తకాలను అందిం చారు.

– చింతమల్ల పెంచల నరసయ్య

ఎంతో సంతృప్తినిస్తోంది



గ్రామాల్లో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో సచివాలయాలను తీసుకువ చ్చారు. పేదలకు సేవ చేయ డంలో ఎంతో ఆనందాన్ని కలిగించింది. వలంటీర్ వ్యవస్థతో ఇంటి ముందుకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది. లబ్ధిదారులు కార్యాలయాలకు రాకుండానే పనులు పూర్తి చేస్తున్నారు. కేవలం జిరాక్స్ కాపీలు వలంటీర్ల ద్వారా పంపిస్తే అర్హత ఉంటే ప్రభుత్వ సంక్షేమ పథ కాలు మంజూరు చేస్తున్నాం. పేదలకు సేవ చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుంది.

– ఎస్‌కే ఖాదర్ మొహిద్దీన్, అనంతసాగరం పంచాయతీ సెక్రటరీ

దర్గా పవిత్రతను కాపాడండి


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనుమసముద్రంపేట: పవిత్ర పుణ్యక్షేత్రం హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గా పవిత్రతను కాపాడాలని కోరుతూ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు విచారణాధికారి ఏకే నజీర్‌కు బుధవారం ప్రజాసంఘాలు వినతిపత్రం అంద జేశాయి. కొద్ది రోజులుగా దర్గా ముతవలి హఫీజ్ పాషాపై వస్తున్న పలు అవినీతి ఆరోపణలకు రాష్ట్ర ప్రభుత్వం విచారణ అధికారిని నియమించిన సంగతి తెలిసిందే. బుధవారం దర్గాలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన వ్యతిరేక, అనుకూల వర్గీ యులు దర్గా ప్రాంతానికి చేరుకోవడంతో కొద్దిసేపు హైటెన్షన్ ఏర్పడింది. ఎస్సై నరేష్ బందోబస్తును ఏర్పాటు చేశారు. సీపీఎం, ఐద్వా, ఆవాజ్ కమిటీ లతో పాటు స్థానికులు హఫీజ్ పాషా ముతవలిగా వద్దంటూ అర్జీలు అందజేశారు. మరో వర్గం ఆయ నకు అనుకూలంగా తమ డిమాండ్‌ను తెలియజే శారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు నివేదిక అంద జేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట దర్గా వక్ఫ్ బోర్డు ఇన్‌చార్జి హుస్సేన్, దర్గా సిబ్బంది, పలు రాజ కీయ పార్టీల నాయకులు ఉన్నారు.

విజ్ఞాన నిలయం గ్రంథాలయం


వేసవి శిక్షణా తరగతుల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మర్రిపాడు(ఆత్మకూరురూరల్): వెలకట్టలేని విజ్ఞాన సంపదకు దేవాలయం గ్రం థాలయమని మర్రిపాడు సర్పంచ్ బీబీ జాన్ అన్నారు. మర్రిపాడు గ్రంథాలయం లో విద్యార్థులకు నిర్వహిస్తున్న వేసవి శిక్ష ణా శిబిరాన్ని బుధవారం సందర్శించి పలు సూచనలు, సలహాలు తెలియజే శారు. వేసవి సెలవుల్లో విద్యార్థులకు పఠనాశక్తిని, సృజనాత్మక విలువలను పెం పొందించేందుకు గ్రంథాలయాల్లో వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలి పారు. స్థానిక నాయకుడు పుల్లయ్య నాయుడు, గ్రం థాలయాధికారి డి.నారాయణరావు, స్థానిక పెద్దలు నారాయణ, సుబ్బరాయుడు, శ్రీనివాసులునా యుడు, తిరుపతినాయుడు పాల్గొన్నారు.

ఇళ్ల లబ్ధిదారులతో అవగాహన సమావేశం


ఇళ్ల లబ్ధిదారులు, సచివాలయం సిబ్బందితో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

ఆత్మకూరు: మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం, పమిడిపాడుల్లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్లు మంజూరై ఇప్పటికీ పనులు మొదలు పెట్టని పలువురు లబ్ధిదారులతో మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు హౌసింగ్ అధికారులతో కలిసి బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. సుమారు 45 మంది లబ్ధిదారులు ఇళ్ల స్థలాలు మంజూ రైనా వివిధ కారణాలతో ఇళ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టలేని కమిషనర్ తెలిపారు. లబ్ధిదారుల్లో కొందరు పొదుపు గ్రూపు సభ్యులు ఉండడంతో మెప్మా సహకా రంతో వారికి రుణాలు ఇప్పించే ప్రయత్నం చేసినట్లు కమిషనర్ తెలిపారు. హౌసింగ్ డీఈ నటరాజ్ మాట్లా డుతూ ఇప్పటికే ఇళ్ల నిర్మాణ పనులకు, మున్సిపల్ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది సంపూర్ణ సహకారం అం దిస్తున్నారని వీటికి తోడు మెప్మా సహకారంతో బేస్‌మెంట్ కోసం పావలా వడ్డీ రుణాలు అందజేస్తుం డడం మంచి పరిణామమన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలి పారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొందరు కాంట్రా క్టర్ల ద్వారా ఇళ్ల నిర్మాణ పనులు చేయిస్తున్నట్లు డీఈ నటరాజ్ తెలిపారు.

మెప్మా రుణం అందజేత

ఈ సందర్భంగా హౌసింగ్ లబ్ధిదారు కె.ప్రమీలకు మెప్మా సహకారంతో రూ.35 వేల రుణం అక్కడిక క్కడే అందజేశారు. కమిషనర్ చేతుల మీదుగా అం దించారు. ఇళ్ల నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీపీఓ చం ద్రశేఖర్, ఆర్‌ఐ ఖాసీం, కౌన్సిలర్ సీహెచ్ కామాక్ష య్యనాయుడు, మెప్మా సీఎంఓ మాధవి, అలీబేగ్, మున్సిపల్ ఏఈ జే ప్రతాప్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనుల వద్ద సౌకర్యాలు కల్పించాలి


పనులు పరిశీలిస్తున్న జెడ్పీటీసీ రామాంజనేయులు

ఉదయగిరి: మండలంలో జరుగుతున్న ఉపాధి పనుల పని ప్రదేశంలో కూలీలకు క్షేత్ర సహాయ కులు, మేట్‌లు తగిన సౌకర్యాలు కల్పించాలని జెడ్పీ టీసీ మోడి రామాంజనేయులు అన్నారు. ఆయన బుధవారం మండలంలోని అప్పసముద్రంలో జరుగుతున్న ఉపాధి పనులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా కూలీలు ఉద యాన్నే పనులకు హాజరై త్వరగా పని ముగిం చుకుని వెళ్లాలన్నారు. పని ప్రదేశంలో తాగునీరు, మజ్జిగ సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచిం చారు. గిట్టుబాటు కూలి పడే విధంగా చర్యలు తీసు కోవాలన్నారు. ఆయన వెంట ఇన్‌చార్జి ఏపీఓ వెలు గోటి శ్రీనివాసులు, క్షేత్ర సహాయకులు ఉన్నారు.

వసతిగృహ విద్యార్థి భార్గవ్ ప్రతిభ

- రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం


భార్గవ్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

సంగం: బీసీ సంక్షేమ వసతి గృహాల్లో రాష్ట్ర స్థాయి లో 10వ తరగతిలో 583 మార్కులతో ప్రథ మ స్థా నం సాధించిన అన్నారెడ్డిపాళెం జెడ్పీ ఉన్నత పాఠ శాల కోటిభార్గవ్‌ను పాఠశాల హెచ్‌ఎం మల్లికా ర్జునరెడ్డి అభినందించారు. కోటిభార్గవ్ స్థానిక బీసీ సంక్షేమ వసతి గృహంలో ఉంటూ జిల్లా పరిషత్‌ఉ న్నత పాఠశాలలో 10వ తరగతి చదివాడు. భార్గ వ్‌ను ఈ నెల 24వ తేదీ విజయవాడలో బీసీ వెల్ఫేర్ మంత్రి ద్వారా సన్మానించనున్నట్లు ఉన్నతాధికా రులు తెలిపారని హెచ్‌ఎం తెలిపారు. కోటి భార్గవ్ మాట్లాడుతూ ఐఐఐటీ లక్ష్యంగా శ్రమించినట్లు తెలి పారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల కష్టం వృథా చేయకుండా బాగా చదువుకుని ఉత్తమ ఫలితాలను సాధించానన్నారు.

ఉత్తమ విద్యార్థినికి అభినందనలు


విద్యార్థినిని అభినందిస్తున్న ఎంఈఓ

ఆత్మకూరు: పదో తరగతి ఫలితాల్లో మండలం లోనే అత్యధిక మార్కులు సాధించిన మండలం లోని కరటంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని స్నేహలత (586 మార్కులు) ఎంఈఓ ఎస్‌కే నజీర్‌బాషా తన కార్యాలయంలో అభినం దించారు. పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం లో బుధవారం ఆ పాఠశాల హెచ్‌ఎం తోట శ్రీనివాసులతో కలిసి విద్యార్థినికి శాలువా కప్పి స్వీట్లు తినిపించారు. ఆమె భవిష్యత్‌లో విద్యలో మరింత రాణించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి, తల్లిదండ్రుల విద్యా కమిటీ చైర్మన్ ఒంటేరు మల్లి కార్జున, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు

అల్లూరు: మాదక ద్రవ్యాలకు బానిసై ఉజ్వలమైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోవూరు సెబ్ సీఐ నరహరిరావు తెలిపారు. బుధవారం మం డలంలోని ఇస్కపల్లి, అల్లూరు–1,4 సచివాలయాల పరిధిలో మాదక ద్రవ్యాల నిరోధంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే కొందరు మాదక ద్రవ్యా లకు అలవాటు పడి జీవితాలను చిత్తు చేసుకుంటున్నారని, వాటికి దూరం గా ఉండాని సూచించారు. నిషేధిత మాదక ద్రవ్యాలను అమ్ముతున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 14500కు తెలియజేయలన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఎస్సై శ్రీనివాసులు సిబ్బంది శ్రీనివాస్, వలం టీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి

జలదంకి: విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని జలదంకి గ్రం థాలయశాఖ అధికారి విజయలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక శాఖా గ్రం థాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు యోగా తర గతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి సెల వుల్లో విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లి విజ్ఞానాన్ని పెంపొందించుకో వాలన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు.

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలి

- మెట్టుకూరి ధనుంజయరెడ్డి


గువ్వల కృష్ణారెడ్డి నివాసంలో నాయకులతో మాట్లాడుతున్న ధనుంజయరెడ్డి

వింజమూరు (ఉదయగిరి): ఉదయగిరి నియోజకవ ర్గంలో నాయకులంతా వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు మెట్టుకూరి ధనుంజయరెడ్డి అన్నారు. వింజమూ రులో బుధవారం వైఎస్సార్‌సీపీ మాజీ కన్వీనర్ గువ్వల కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పల్లాల కొం డారెడ్డి నివాసాలకు వెళ్లారు. వారితో పార్టీ బలోపేతం పై చర్చించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవ ర్గంలో వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యమన్నారు. మండలంలోని ముఖ్యమైన నాయకులను సమ న్వయం చేసుకుంటూ కార్యకర్తలకు అన్నివిధాలా అం డగా ఉంటామన్నారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ కేడర్‌కు భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల కన్వీనరు శ్రీనివాసులురెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయ కుడు రేణమాల శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున్, సూరం వినోద్‌కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

హనుమాన్ జయంతికి ముమ్మర ఏర్పాట్లు

ఆత్మకూరు: పట్టణంలోని బైపాస్ రోడ్డు వద్ద కొలు వైన అభయాంజనేయస్వామి ఆలయంలో హను మంతుడి జన్మదినాన్ని పురస్కరించుకుని 14వ తేదీ ఆదివారం విశేష కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు బుధవారం తెలిపారు. ఆ రోజు వేకువజామునే స్వామి వారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, అనంతరం తమలపాకులతో సహస్రనామ పూజ, అనంతరం సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ఆంజనేయ దీక్షాదారులతో శోభాయాత్ర ఆల యానికి చేరుకున్న అనంతరం ప్రత్యేక పూజలు చేసి, తదుపరి సువర్చలాదేవి సమేత హనుమాన్ కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారీస్థా యిలో అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. సాయంత్రం 60 అడుగుల అభయాంజనేయ స్వామి భారీ విగ్రహానికి ప్రత్యేక ఏర్పాట్లతో పాలాభిషేకం ఆకర్షణీయంగా జరపనున్నట్లు తెలి పారు. రాత్రికి ఆలయ ప్రాంగణంలో స్వామివారి పల్లకి సేవ ఉత్సవం ఉంటుందన్నారు.

ప్రజలకు అందుబాటులో సచివాలయ సేవలు


సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేస్తున్న డివిజనల్ అభివృద్ధి అధికారి కనకదుర్గాభవాని

కావలి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం గా ప్రజల వద్దకే పాలన సాగించేలా సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చిందని అందుకు తగినట్లు సచి వాలయ సిబ్బంది పని చేస్తూ ప్రజల మన్ననలు పొం దాలని డివిజనల్ అభివృద్ధి అధికారి ఎస్.కనకదుర్గా భవాని తెలిపారు. మండలంలోని రుద్రకోట సచివాల యాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో అందుతున్న సేవ లపై ఆరా తీస్తూ ఎస్‌డీజీ సర్వే పురోగతిపై చర్చించి వారికి పలు సలహాలు, సూచనలందించారు. ప్రైవేట్ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న పేద పిల్లలకు ఉచిత విద్య నమోదు గురించి వారికి తెలిపారు. అనం తరం హౌసింగ్ కాలనీల నిర్మాణ పనులను పరిశీలించి సచిలయంలో సూచిక బోర్డులను ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివా లయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి


పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఐజాక్‌ప్రవీణ్

ఉదయగిరి: మండలంలో జరుగుతున్న నాడు–నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎం పీడీఓ ఐజాక్‌ప్రవీణ్ అన్నారు. ఆయన బుధవారం పట్టణంలోని నాగులబావి వీధి పాఠ శాలలో జరుగుతున్న నాడు–నేడు పనులు పరిశీ లించి సూచనలందించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రధానోపాధ్యా యులు పీఎంసీ సభ్యులను సమన్వయం చేసుకుని జూన్ 12వ తేదీ లోపు పనులు పూర్తి చేసుకోవాలన్నారు. ఆయన వెంట ప్రధానోపా ధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఆదిశేషారెడ్డి ఉన్నారు.

పేదలకు వైద్యసేవలందించటమే లక్ష్యం


అనాథ పిల్లలకు దుస్తులు అందిస్తున్న విశ్రాంత డీఎంహెచ్‌ఓ మాశిలామణి

వింజమూరు (ఉదయగిరి): పేదలకు వైద్య సేవలు అందించి వారికి సహాయం చేయడమే లక్ష్యమని విశ్రాంత డీఎంహెచ్‌ఓ కె.మాశిలమాణి తెలిపారు. వింజమూరులోని మాశిలామణి వైద్యశాల 9వ వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. ఆయన మాట్లా డుతూ మెట్ట ప్రాంతం, గ్రామీణ ప్రాంతమైన ఉద యగిరి నియోజక వర్గంలో వైద్యసేవలు పేదలకు అందిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో నలభై ఏళ్లుగా వైద్య సేవలందిస్తున్నామన్నారు. లాభాపే క్షతో కాకుండా సేవాభావంతో పని చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో కేఎంఎస్ ట్రస్ట్ చైర్మన్ నిర్మలమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నృసింహుడికి వైభవంగా ఏకాంతసేవ


చందనాలంకరణలో దేవదేవేరులు

వింజమూరు(ఉదయగిరి): వింజమూరు మండలం లోని నల్లగొండ్ల క్షేత్రంలో జరుగుతున్న లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ఏకాంత సేవతో ముగిశాయి. ఉదయం విశేష పూజలు, నిత్యహోమం నిర్వహించారు. రాత్రికి వీరాంజనేయస్వామికి సహస్ర నామార్చన చేశారు. అనంతరం శ్రీవారు, అమ్మవార్లకు ఊంజల్‌సేవ నిర్వహించారు. మహిళలు పాటలు పాడారు. ధర్మకర్త అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి మాట్లా డుతూ బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహిం చేందుకు సహకరించిన పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, గ్రామపెద్దలు, ఉభయకర్తలకు, ధర్మకర్తల మం డలి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

పౌష్టికాహారం తీసుకోవాలి



చేజర్ల: గర్భిణులు, బాలింతలు రక్తహీనత నుంచి కాపా డుకునేందుకు పౌష్టికాహారం తీసుకోవాలని చేజర్ల పీహెచ్‌సీ వైద్యురాలు ప్రమీలారాజకుమారి సూచిం చారు. బుధవారం మండలంలోని యనమదలలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యన మదల సచివాలయంలో పలువురిని ఆమె పరీక్షిం చారు. మందులు ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ వేస విని దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించా లన్నారు. వడదెబ్బ తగలకుండా చల్లని ప్రదేశాల్లో ఉం డాలన్నారు. బాగా విట మిన్స్ ఉండే కాయ కూరలు, ఆకు కూరలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో నర్సులు అనూషా, షకీలా, ఆశ వర్కర్ భాగ్యమ్మ పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైభవంగా సీతారాముల పట్టాభిషేకం


పట్టాభిషేకంలో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

మర్రిపాడు(ఆత్మకూరురూరల్): మర్రిపాడు మండలం బ్రాహ్మణపల్లిలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సీతారాముల పట్టాభిషేకం వైభవంగా జరిగింది. మాజీ ఎం పీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మణిమంజిరి, మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, శ్రీదేవి, మేకపాటి తులశమ్మ తదితరులు ప్రధాన ఉభయకర్త లుగా విశేష పూజలు, అర్చనలు నిర్వహిం చారు. అనంతరం నిర్వహించిన గ్రామోత్సవం కనుల పండువగా సాగింది.

వైఎస్సార్ కంటి వెలుగు పరీక్షలు


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కొండాపురం: మండలంలోని గరిమెనపెంట పంచాయతీ చల్లగిరగలలో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకం కింద వృద్ధులకు ఉచిత కంటి వైద్య పరీక్షలను బుధవారం నిర్వహిం చారు. కంటి వైద్యాధికారి వెంకటసుబ్బయ్య కంటి పరీక్షలు నిర్వహించారు. ఆపరేషన్లు అవ సరమైన వారికి ఉచితంగా చేయిస్తున్నట్లు తెలి పారు. కంటి అద్దాలు, మందులు అవసరమైన వారికి అందజేస్తున్నామన్నారు. ఆరోగ్య సిబ్బం ది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

విజ్ఞాన సముపార్జనకు తోడ్పాటు


విద్యార్థులకు గ్రంథాలయం గురించి వివరిస్తున్న దృశ్యం

కొండాపురం: రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల్లో అమలు చేస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలతో విద్యా ర్థులకు విజ్ఞాన సముపార్జనకు ఎంతో మేలు చేకూర్చుతుందని కొండాపురం గ్రంథాలయ అధికారి జె.కొండయ్య అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా విద్యార్థులతో కథల పుస్త కాలు, వ్యాసరచన పుస్తకాలు విద్యార్థులతో చది వించారు. విద్యార్థుల్లోని సృజనాత్మకత పెంపొం దేలా ఈ కార్యక్రమాలు ఉపయోగ పడతాయ న్నారు. బుధవారం స్థానిక అంగన్‌వాడీ కార్యకర్త డి.అంకమ్మ విద్యార్థులకు గ్రంథాలయంతో విద్యార్థులకు కలిగే ప్రయోజనాన్ని, పుస్తకాలు చదివితే కలిగే ఫలితాలను తెలియజేశారు.

25 మంది సచివాలయ సిబ్బందికి మెమోలు

ఉదయగిరి: మండలంలోని గ్రామ సచివాల యాల్లో విధులు నిర్వహిస్తున్న 25 మంది ఉద్యోగులకు బుధవారం ఎంపీడీఓ ఐజాక్‌ప్ర వీణ్ మెమోలు జారీ చేశారు. సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్, ఇంజినీరింగ్, ఎనర్జీ, వెటర్నరీ, అగ్రికల్చర్ సహాయకులు, ఏఎన్‌ఎంలు, పంచాయతీ కార్యదర్శులు విధుల్లో సమయపాలన పాటించకపోవడంతో బయోమెట్రిక్ హాజరు వేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో మెమోలు జారీ చేసి నట్లు ఆయన తెలిపారు. మెమోలు అందిన మూడు రోజుల్లోగా ఉద్యోగులు తమ సంజా యిషీని లిఖిత పూర్వకంగా అందజేయాల న్నారు. లేని పక్షంలో చర్యల నిమిత్తం ఉన్నతా ధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.

పరిశుభ్రమైన తాగునీటి సరఫరాకు వినతి

ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని తాగునీరు సరఫరా చేసే రక్షిత మంచినీటి పథకం ప్లాంట్ వద్ద సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఉద్యో గులను ఏర్పాటు చేసి పరిశుభ్రమైన తాగునీరు సరఫరా చేయించాలని సీపీఎం, సీఐటీయూ నాయకులు బుధవారం కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఇటీవల తాగునీటి సర ఫరాలో అంతరాయం కలగడంతో పాటు మలినా లతో కూడిన అపరిశుభ్రమైన తాగునీరు సరఫరా జరిగిందని, దీంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారని కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చారు. తాగునీటిలో ఆలం కలపడంలో శిక్షణ పొందిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. సీపీఎం నాయకులు డేవిడ్‌రాజు, షేక్ సందానీ, సీఐటీయూ నాయకుడు నాగయ్య, జయకుమార్, రమణయ్య పాల్గొన్నారు.

మద్యం దుకాణాల తనిఖీ

సీతారామపురం: మద్యం దుకాణాలు, కల్లు దుకాణాలను నెల్లూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాసులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. నిబంధనల ప్రకారం కల్లు దుకాణాలు నిర్వహించాలన్నారు. మద్యం దుకాణాల్లో నగదును ఏరోజుకారోజు బ్యాం క్‌లో జమ చేయాలన్నారు. రికార్డులు సక్రమం గా ఉంచుకోవాలన్నారు.ఆయన వెంట సిబ్బం ది ఉన్నారు.